# అన్ని రంగాల్లో రాణించాలి




కుట్టు మిషన్లు అందజేస్తున్న లారస్ ఎండీ వాసుదేవరావు

పరవాడ: మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని లారస్ ఫార్మా కంపెనీ ఎండీ వాసుదేవరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రాంకీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పురుషులతోపాటు సమానంగా మహిళలు రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఫార్మా కంపెనీ యాజమాన్యాలు సమకూర్చిన 15 కుట్టు మిషన్లను స్థానిక ఆదర్శ మాక్స్ లిమిటెడ్ సంస్థకు చెందిన మహిళలకు అందజేశారు. లారస్ మహిళా ఉద్యోగులు కుట్టుమిషన్లు వితరణ ఇవ్వడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. రాంకీ జీఎం రామ్మోహన్ రెడ్డి, వైకాపా నాయకులు ఇల్లపు ప్రసాద్, రాంకీ సీడీవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అభిలాష, రాంకీ సంస్థల ఆధ్వర్యంలో

అభిలాష సేవా సంస్థ, రాంకీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం తాడిలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ మాదంశెట్టి నీలబాబు, న్యాయవాది కాక్షాయిని మాట్లాడుతూ మహిళలంతా స్వావలంబన దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. అభిలాష ఆధ్వర్యంలో 10 మంది నేత్రదానం చేయడానికి నమోదు చేయించుకున్నారు. మాజీ సర్పంచి బొడ్డపల్లి అప్పారావు, అభిలాష ప్రతినిధులు ఎం.గోవిందరావు, రమణ, రాజు, శ్రీను, సూరఅప్పారావు,రాంకీ సీడీవో శ్రీకాంత్ పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన మహిళలు

# నిర్వాసిత మహిళల అభివృద్ధికి కృషి




జుకీ మెషీన్లు అందిస్తున్న దృశ్యం

**అగనంపూడి, న్యూస్‌లైన్:** ఫార్మా సిటీ నిర్వాసితులు, పరిసర గ్రామాల మహిళల ఉపాధికి రాంకీ ఫౌండేషన్ విశేష కృషి చేస్తోందని సంస్థ ఫార్మాసిటీ జనరల్ మేనేజర్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫార్మాసిటీలోని వివిధ కంపెనీల ఆర్థిక సహకారంతో అందించిన జుకీ మెషీన్లను మాక్స్ ప్రతినిధులకు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రాంకీ ఫార్మాసిటీ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా రెండేళ్ల క్రితం శ్రీ ఆద ర్శ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీని ప్రారంభించిందన్నారు. ఈ సొసైటీ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్టు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. లారస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ వాసుదేవరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఫార్మాసిటీ నిర్వాసిత సంఘం నాయకుడు ఇల్లపు ప్రసాద్, ఈసాయి మేనేజర్ అడ్మిన్ గోవిందరావు, ఫార్మాజెల్ ప్రతినిధి మోహన్, రాంకీ మేనేజర్ (హెచ్ఆర్) బండారు లక్ష్మణరావు, రాంకీ ఫౌండేషన్ ప్రతినిధులు మాచర్ల శ్రీకాంత్, లక్ష్మణరావు పాల్గొన్నారు.